Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 113 | Thursday 03.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 113 | గురువారం 03. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

### రిజర్వేషన్లు కావాలంటే...

## జనాభా తేలాలి

**: రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలులేదని కోర్టులు స్పష్టం చేశాయని ఆయన గుర్తు

మిగతా 2 లో

### మార్పులను అంగీకరించకపోతే...

# కమిటీకి అర్థం లేదు



**లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...**

**విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా**

**లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం**

**చర్చకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా**

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో బుధవారం ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు. రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు. దీనికి సమాధానంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు. ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను

మిగతా 2 లో

### ఐదుగురు ఎమ్మెల్సీల...

## ప్రమాణ స్వీకారం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** :ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి ఎంపికైన ఐదుగురు శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు,బిటి నాయుడు,కొణిదల నాగేంద్ర రావు(నాగబాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని చైర్మన్ చాంబరులో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కె.అచ్చన్నాయుడు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్,ఉప కార్యదర్శి రాజ్ కుమార్,ఇతర అధికారులు, పలువురు ఎంఎల్ఏలు,ఎంఎల్సిలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు...

# క్షమాపణ చెప్పాలి

**ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు...**

**వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి..**

**కానీ 163 కోట్లేనా?**



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి

మిగతా 2 లో

### భక్తులకు మెరుగైన...

# సేవలందించండి

**: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

వెలగపూడి **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలదించాలని టిటిడి పాలకమండలికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. సామన్య భక్తులకు పెద్ద పీట వేయాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి ఈరోజు టిటిడి పాలక మండలి సభ్యులతో సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్

మిగతా 2 లో



### నేను ఏది నమ్ముతానో...

# అదే పాటిస్తాను

**తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం**

**విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం**

**పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ అధినేత జగన్ బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా

మిగతా 2 లో



### తప్పుడు ప్రచారాలు చేస్తే...

# సహించను... : మంత్రి

**సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి**

**అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి**

**కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్**

**త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య**

**రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సీఎం చంద్రబాబు నాయు డు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి

మిగతా 2 లో

# సంపాదకీయం

## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్‌ఎస్‌ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్‌ఎస్‌ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్‌ఎస్‌ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్ధం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపి స్నేహం ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూా చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

# మార్పులను అంగీకరించకపోతే...

అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి. వక్ఫ్ నిర్వచనానికి నవీకరణలు చేయడం, నమోదు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వక్ఫ్ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటివి కూడా సవరణ బిల్లులో ఉన్నాయి. వక్ఫ్ చట్టం-1995, నిర్వహణ లోపాలు, అవినీతి మరియు వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ వంటి సమస్యలపై విమర్శలు ఎదుర్కొంటోంది. వక్ఫ్ అంటే 'దాతృత్వం' అని అర్థం. ఇది ముస్లింలు మతపరమైన, ధార్మిక లేదా ప్రైవేట్ ప్రయోజనాల కోసం విరాళంగా ఇచ్చిన వ్యక్తిగత ఆస్తి. ఒకసారి వక్ఫ్‌గా ప్రకటించిన తర్వాత, ఆస్తి యొక్క యాజమాన్యం దేవునికి చెందినదిగా పరిగణించబడుతుంది మరియు దాని స్వభావాన్ని మార్చలేము. భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల పాలన వివిధ చట్టపరమైన పాలనల ద్వారా అభివృద్ధి చెందింది. ఇది 1995 నాటి వక్ఫ్ చట్టంతో ముగిసింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులు 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న 8.7 లక్షల ఆస్తులను నియంత్రిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ. 1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ప్రపంచంలోనే భారతదేశంలోనే అతిపెద్ద వక్ఫ్ హోల్డింగ్ ఉంది. సాయుధ దళాలు మరియు భారతీయ రైల్వేల తర్వాత ఈ వక్ఫ్ బోర్డులే దేశంలోనే అతిపెద్ద భూయజమానులుగా ఉన్నాయి.

## ముస్లింలను తప్పుదోవ పట్టించిన...

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు. అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే...

నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

**నైపర్ గడ్డితో గ్యాస్**

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్‌ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

**సీబీఎన్ బ్రాండే మా ధైర్యం!**

మొన్నే ఢిల్లీలో ఒక ఇంటర్వ్యూ కి వెళ్ళా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్‌టీపీసీ, ఆర్సీలార్ మిట్టల్, బీపీసీఎల్, టాటా పవర్, టీసీఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చేయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

**రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం**

రిలయన్స్ ఫౌండర్ ఛైర్మన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీతో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీతో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేశ్ అంబానీని, అనంత్ అంబానీని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను. కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**కనిగిరి ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం. ఆగస్టులో సీఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం. తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైసీపీ నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది. వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బీసీ గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బీసీ సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బీసీ నేతలపై దొంగ కేసులు పెట్టారు. నాపై కూడా 23 కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94 శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు. మీకు అండగా నిలుస్తాం.

**కనిగిరి నియోజకవర్గంలోనే 50 ప్లాంట్లు**

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సీబీజీ ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి వంద సీబీజీ ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50 వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50 ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అవిశ్రాంతంగా పని చేశారు. కనిగిరి ప్రజల కోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేశ్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పీఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేను ఏది నమ్ముతానో...

గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశాఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో 10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుందని, అయితే ఆరుగురిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగిలిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేకపోయానని, జగన్ 2.%ూ%లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

## రిజర్వేషన్లు కావాలంటే...

చేశారు. జనగణనతో పాటు కులగణనను కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు. బీసీలను బలపర్చాలనే ఆలోచన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి లేదని ఆయన విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## 400 ఎకరాలను ధ్వంసం చేస్తుంటే హైడ్రా, రంగనాథ్ ఎక్కడ?: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం ధ్వంసం చేస్తుంటే హైడ్రా, కమిషనర్ రంగనాథ్ ఎక్కడకు వెళ్లారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. హెచ్‌సీయూ పరిధిలో మూడు చెరువులు ఉన్నాయని, చెరువులను కాపాడతామని చెబుతున్న హైడ్రా ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. కేసీఆర్ హరితహారం చేస్తే, రేవంత్ రెడ్డి హరిత సంహారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరుతో ఆ ప్రాంగణంలోని జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి పోలీసులను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ భూముల వ్యవహారంపై బీజేపీ, కాంగ్రెస్ కలిసి నాటకమాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోకి పోలీసులు రాకుండా అడ్డుకోవచ్చని వ్యాఖ్యానించారు. డ్రోన్ కెమెరాలతో జేసీబీ వీడియోలు తీసిన ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు. బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, కానీ పార్కులను, అడవులను విక్రయిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీలోని భూమిని ఇవ్వవచ్చు అన్నారు. 400 ఎకరాల భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. గురువు చంద్రబాబు బాటలోనే శిష్యుడు రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు.

# భక్తులకు మెరుగైన...

ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు%ూ% సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ. అనంతరం చంద్రబాబు భక్తుడికి, భగవంతుడికి అనుసంధానకర్తగా టిటిడి పాలకమండలి పనిచేయాలని కోరారు.

## అంతర్ జిల్లాల యోగా ఛాంపియన్షిప్ లో......

# తేజశ్రీ కి సర్టిఫికెట్ ప్రదానం

### అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర బాబు




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: అంతర్ జిల్లా ల యోగా ఛాంపియన్షిప్ లో తేజశ్రీ కి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. బుధవారం ఈ సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా తేజశ్రీని పలువురు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ గేమ్స్ నిర్వహించిన అంతర్ జిల్లాల యోగ చాంపియన్షిప్లో తేజశ్రీ పాల్గొన్నారు. కే ఎల్ కృష్ణంరాజు కుమార్తె తేజశ్రీ కుప్పం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏడవ తరగతి చదువుతోంది. 14 నుంచి 17 వయసు కలిగిన విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో నిర్వహించగా తేజశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తేజశ్రీని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర బాబు,పి.ఇ.టి, ఉపాధ్యాయులు పుష్ప,సునీత, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## ఆటిజం సకాలంలో గుర్తిస్తే ....

# వాటి లక్షణాలను తగ్గించవచ్చు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: ఆటిజం సకాలంలో గుర్తిస్తే లక్షణాలను తగ్గించవచ్చు అని ప్రధానోపాధ్యాయులు మోహన్ అన్నారు బుధవారం ఏప్రిల్ రెండవ తేదీ ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం భవిత కేంద్రంలో అటిజం తోపుట్టిన పిల్లలకు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు.. వీరు అందరితో కలిసే విధంగా అందరూ కృషి చేయాలని తెలియజేశారు అలాగే ఆటిజం ఉన్న పిల్లలకు రోజు ఫిజియోథెరపీ చేస్తే కొంత మెరుగు పడవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయురాలు అరుణ ఉపాధ్యాయుడు చరణ్ పాల్గొన్నారు.

# శ్రీకారం కోడి ఉభయ దారుల రాక ..



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం లోని చవటగుంట మహాభారత ఉత్సవాలలో ప్రారంభం కార్యక్రమము శ్రీకారం కోడి కార్యక్రమానికి ఉభయ దారులు బండి సోమ సుందర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఆధ్వర్యంలో ...


# చవట గుంటలో చలివేంద్రం ఏర్పాటు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: వెదురుకుప్పం పోలీస్ వారి ఆధ్వర్యంలో చవట గుంటయందు చలివేంద్రం ఏర్పాటు. ప్రస్తుతం వేసవికాలం మొదలైనందువలన అధిక ఉష్ణోగ్రత కారణం చేత ఎవరే కాని వడదెబ్బకు గురి కాకూడదు అనే ఉద్దేశంతో చవట గుంట యందు చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది.

# ఈ నెల 4 న పెన్షనర్స్ డే


శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: శ్రీకాళహస్తి ప్రభుత్వ ఉద్యోగులు 25మంది సీని యర్లకు సన్మానము ఏప్రిల్ 4 వ శుక్రవారం ఉదయం ప్రభుత్వాస్పత్రి వద్ద చెంచులక్ష్మి కాలనీ దగ్గర ఉన్న పెన్షనర్స్ భవన ము నందు శ్రీకాళహస్తి విశ్రాంత ఉద్యోగుల సంఘం వారిచే పెన్షనర్స్ డే తదుపరి 25 మంది సీనియర్లకు సన్మానము జరుగుతుందని సంఘాధ్యక్షులు బి.వెంకయ్య ఒక ప్రకటనలో తె లిపారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్లు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి. జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




## మా అన్న రాజా అసలైన .....

# టిడిపి నాయకుడు.. ఎమ్మెల్యే డాక్టర్ థామస్

### నాతో ఉంటూ తొట్టి గ్యాంగ్ పగలు ఎల్లో రాత్రి పచ్చ పార్టీలతో తిరిగేవారు ఎవరో నాకు తెలిసిపోయింది - 90 ఎం.ఎల్ బ్యాచ్ ఆగడాలు డ్రామాలు నే కళ్లారా చూసా ఇకపై అవి సాగవు



కార్వేటి నగరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: నా సొంత అన్న రాజా అసలైన తెలుగుదేశం నాయకుడు 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కి కష్టపడుతూ ఉన్నాడు గతంలో సర్పంచ్ ఎలక్షన్లో పోటీ చేసినప్పుడు మా అన్న రాజాపై కత్తితో నరికారు అయినా జై తెలుగుదేశం జై చంద్రబాబు నాయుడు అన్నాడు అలాంటి వాళ్ళు అసలైన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు... నేను నియోజకవర్గంలో అప్పుడప్పుడు రాలేను పక్షంలో మా అన్న రాజా మండల అధ్యక్షుడు మీ దగ్గరకు వస్తారు మీ సమస్యను పరిష్కరిస్తారు.. అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు.. ఇకపై 90 ఎం.ఎల్ బ్యాచ్ ఆగడాలు డ్రామాలు గల్లారా చూసాను ఇకపై వారి ఆటలు సాగవు తెలుగుదేశం పార్టీకి కష్టపడిన వారికి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా అని తెలియజేశారు అలాగే మా చిన్నాన్న కొడుకు యోనా తెలుగుదేశం పార్టీలో ఉన్నారు గతంలో మా చిన్నాన్న కుమారుడు యోనా ను కత్తితో పొట్టపై పొడిచారు వారు అప్పుడు తిరుపతిలో రుయా ఆసుపత్రిలో ఆరు నెలల పాటు చికిత్స పొంది మళ్లీ పార్టీ మీద విపరీతమైన అభిమానంతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు వీరు అసలైన తెలుగుదేశం కార్యకర్త లు అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అనంతరం చేనేత కార్మికులకు 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్రన్ మండల అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, మాజీ ఎంపీపీ జనార్ధన్ రాజు మురళి రాజు, టిడిపి యువ నాయకుడు పవన్ మైనారిటీ నాయకుడు సంధాని, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు రేషన్ బియ్యంను అక్రమంగా .....

# కర్ణాటక కు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: కుప్పం నియోజకవర్గం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.మల్లేష్ యాదవ్ రాళ్ళబుదుగురు ఎస్.ఐ. ఐ. నరేష్ బుధవారం ఉదయము నిర్వ హించిన స్పెషల్ డ్రైవ్ లో తమిళనాడు బార్డర్ నుండి కర్ణాటక రాష్ట్రం బంగారు పేట రైస్ మిల్ కు ఏపీ 39 %ఖజీ%0531 నెంబర్ గల మహీంద్రా దోస్త్ వాహనమును లో శాంతిపురం మండలం నడుంపల్లి గ్రామ నివాసి టీ.వీ. తులసి రామ్ (41స0.) వీ. కోట మండలం పట్రపల్లి గ్రామానికి చెందిన టి .కుశాల్ కుమార్ (21 సం) గుడిపల్లి మండలం యామగానిపల్లికి చెందిన వి నాగేంద్ర (21 సం) కలసి సుమారు 3009 కేజీల ప్రభుత్వ రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా పోలీసుల తనిఖీలు పట్టు పడ్డారు. వీరు నుండి స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ 90,270 ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నట్లు



## ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన పనుల పురోగతి లో.....

# ఏపీడీలు, ఏపీఓ లు పూర్తి స్థాయిలో నిమగ్నమై పనిచేయండి

### భూగర్భ జలాల సంరక్షణ కు చేపడుతున్న ఫారం ఫాండ్ నిర్మాణం పై రైతులకు అవగాహన పెంచండి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన పనుల పురోగతి లో ఏపీడీలు, ఏపీఓ లు పూర్తి స్థాయిలో నిమగ్నమై పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్,జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనుల పురోగతి పై ఏపీఓ లు, ఏపీడి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రధానంగా భూగర్భ జలాల పెంపు నకు చేపట్టిన ఫారం ఫాండ్ నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు. రైతులకు వీటి నిర్మాణం పై అవగాహన పెంచాలని ఆదే శించారు. ప్రతి మండలం లో మోడల్ ఫారం ఫండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. తద్వారా రైతులకు పూర్తిగా అవగాహన కల్పించేందు కు ఎక్కువ అవకాశాలు కలవన్నారు. ఫారం ఫాండ్ నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాల ని మేట్స్,టెక్నికల్ అసిస్టెంట్లు,ఇతర సంబం ధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఉపయోగపడేలా ఫారం ఫాంట్ లోను పెద్ద ఎత్తున నిర్మాణాలు జర గాలన్నారు. తద్వారా భూగర్భ జలాల పెంపు నకు ఎక్కువ అవకాశాలు కలవని తెలిపారు. ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకో వాలని నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్లాల ని అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచే యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రవికుమార్,ఏపీఓ లు, ఏపీఓ లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: అన్నమయ్య జిల్లా పీలేరులోని ఎం.ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల (ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల) 1975 ఎస్. ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళ నం ఒక మరపురాని జ్ఞాపకంగా నిలిచింది. 50 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాప కాలను నెమరువేసుకుంటూ ఆనందంతో మునిగిపోయారు. 82 సంవత్సరాల వయ స్సులో కూడాతమ విద్యార్థుల ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి గుర య్యారు. ఏ.రెడ్డి సుబ్రహ్మణ్యం, కె.ఆర్. వెంకట్ రెడ్డి వంటి ఉపాధ్యాయులు అనా రోగ్య పరిస్థితుల్లో కూడా హాజరై విద్యార్థుల చే సన్మానం పొందడం అ ం ద ర ి న ీ క ద ి ల ి ం చ ి ం ది. బెంగళూరు,మైసూర్,హైదరాబాద్, తిరు పతి వంటి దూర ప్రాంతాల నుండి కూడా పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజ రయ్యారు. శంకర్ రాజు యొక్క కవితలు పీలేరు యొక్కగొప్పతనాన్ని,పూర్వ విద్యా ర్థుల అనుభవాలను,చిన్ననాటి జ్ఞాపకాల ను అందరికీగుర్తు చేశాయి. విద్యార్థులు తమ బాల్యంలోని అనేక సంఘటనలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. సమా వేశంలో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, టేబుల్స్ తయారు చేయడం. మెరిట్ స్కాలర్షిప్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందిం చడం. ప్రతి సంవత్సరం ఈ పూర్వ విద్యార్థు ల సమ్మేళనాన్ని నిర్వహించడం. పేద విద్యా ర్థులకు ఆర్థిక సహాయం అందించడం. ప్రభుత్వ పాఠశాలలో కావలసిన సౌకర్యా లు కల్పించడం వంటి నిర్ణయాలు తీసుకు న్నారు. ఈ సమ్మేళనం కేవలం పూర్వ విద్యా ర్థులను కలపడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి కూడా ఒక వేదికగా మారింది. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహాన్ని, అనుబంధాన్ని మరింత బలప రిచింది. పై సమావేశానికి 75 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబముతో హాజర య్యారు. పై సమావేశానికి ముఖ్యులుగా వంగి మల్ల రామచంద్ర, మల్లికార్జున రెడ్డి, శంకర్ రెడ్డి,ఈశ్వరరావు,సేతు మాధవ రెడ్డి,పురం రమణ,నాగరాజు, జ్యువలరీ ప్రకాష్,సుమారు వందమంది పూర్వ విద్యా ర్థులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6న ....

# బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు

### 46వ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నేతలకు పిలుపు




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: శ్రీకాళహస్తి ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గం పరిధిలోని బిజెపి నేతలు, కార్యకర్తలకు రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ దిశానిర్దేశం చేశారు. జాతీయ పార్టీ ఆదేశాలు మేరకు ఆరోజున బెరివారి మండపం కూడలి వద్ద పార్టీ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అనంతరం పట్టణంలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించబడునని తెలిపారు. ఏప్రిల్ 6న ఉదయం 7.00 గంటలకే ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీని ఎగురవేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి , 14వ తేదీన బీ ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి పుష్పాంజలి ఘటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్సులు చెల్లించాలని....

# ఫోన్ వస్తే నమ్మకండి

### కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: ఫోన్ పే గూగుల్ పే ద్వారా ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని ఫోన్ కాల్ వస్తే చెల్లించరాదని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు సూచించారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని వ్యాపార స్తులు ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటే పురపాలక సంఘంలోని కౌంటర్ ద్వారా మాత్రమే చెల్లించాలని స్పష్టం చేశారు. ఫైబర్ నేరగాళ్ల పన్నాగ ముగా గుర్తించాలని వ్యాపారస్తులను కోరారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు విధిగా తమ ట్రేడ్ లైసెన్సు లను పునరుద్ధరించు కోవాలంటే పురపాలక సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కౌంటర్లు మాత్రమే వినియోగించు కోవాలని కమిషనర్ సూచించారు.

# జనసేన నాయకులు కోర్టుకు హాజరు



వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం వరదయ్యపాలెం మండలం జనసేన నాయకులు బుధవారం సత్యవేడు కోర్టు హాజరు 2023 జూలై 11న వైసీపీ నాయకులు, వాలంటీర్లు పవన్ కళ్యాణ్ గారి దిష్టిబొమ్మను దగనం చేయడంతో నిరసనగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో అదే రోజున పవన్ కళ్యాణ్ చిత్రపటానికి బస్టాండ్ ఆవరణలో పాలాభిషేకం చేయడం జరిగింది దీనితో వైసిపి నాయకులు జనసేన కార్యకర్తలపై కక్ష పూర్వకంగా ఎనిమిది మంది జనసేన కార్యకర్తలపై క్రిమినల్ కేసు నమో చేయడం జరిగింది ఈ కేసులో ఈరోజు కోర్టుకు హాజరైన వారు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, శ్రీధర్, సాగర్, శేఖర్, జయకుమార్, జనార్ధన్, రాజేష్, యోగేష్, హాజరయ్యా,

## రైతులకు వ్యవసాయ పనిముట్లు.....

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సత్యవేడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగం గా పలువురు రైతులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాయితీ ధరలపై వ్యవ సాయ పనిముట్లను పంపిణీ చేశారు. బుధ వారం మండల పరిధిలోని మదనంబేడు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగ ణంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మె ల్యే ఆదిమూలం రైతులకు వ్యవసాయ పని ముట్లను అందించారు. ముఖ్య అతిథులు గా ఎంపీడీవో చంద్రశేఖర్, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం హాజర య్యారు. ఈ సంద ర్భంగా ఆఫ్ కేజీ వీల్స్ వ్యవసాయ పనిముట్లను ముగ్గురు రైతు లకు రాయితీ ధరలపై ఎమ్మెల్యే ఆదిమూ లం అందించారు. దీని పూర్తి ద్వారా 20వేల రూపాయలు కాగా సబ్సిడీ పోను రైతులకు 12,500 రూపాయలకు అందించడం జరి గింది. అలాగే మండలంలో 14 స్ప్రింగ్ మడ కలను 14 మంది రైతులకు సబ్సిడీ పోను 20వేల 145 రూపాయలకు, లెవ లింగ్ బ్లేడ్లు,వీలర్స్,మొద్దు మడకలు తది తర వ్యవసాయ పనిముట్లను కూడా రాయితీ ధరపై రైతులకు పంపిణీ చేయడం జరిగింది. దీంతో పాటు తైవాన్ స్ప్రేర్స్ కూడా రైతులకు రాయతి ధరపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతన్నల సంక్షేమాన్ని అప్పటి ప్రభుత్వం విస్మరించిందన్నారు. కనీసం రైతులు అవసరమైన వ్యవసాయ పనిముట్లు కూడా సబ్సిడీ ధరలపై ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోకి రాగానే రైతులు అవసర మైన వ్యవసాయ పనిముట్లను రాయితీ ధరపై అందిస్తున్నామన్నారు. రైతులుకూడా దీన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయా న్ని లాభసాటిగా తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏవో మురళి, వ్యవసాయ అసిస్టెంట్లు రుద్రయ్య, టిడిపి నాయ కులు శశిమోహన్ నాయుడు, మురళి( కోళ్ల చిన్న), ప్రభాకర్ రెడ్డి, సుబ్రమ ణ్యం రాజు,ఆనందన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్

గురువారం 03 -04-2025

## టిడిపి కుప్పం పట్టణ ట్రెజరర్ గిరిధర్ బాబు

### తండ్రి వర్ధంతి వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 02: టిడిపి కుప్పం పట్టణ ట్రెజరర్ గిరిధర్ బాబు తన తండ్రి వర్ధంతి వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో నిర్వహించారు. తన తండ్రి సుబ్బరాయుడు శెట్టి మరణించి మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికంగా ఉన్న విక్టరీ బోర్డింగ్ పాఠశాల నందు అన్నదాన కార్యక్రమం తో పాటు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, గుడ్డల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దాతలను అభినందించారు.

## ఎన్నాళ్లీ ఎదురు చూపులు

నెల్లూరు :తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది. ఉగాది నాటికి గుడ్ న్యూస్ అందుతుందని భావించిన తెలుగు తమ్ముళ్లకు భర్తీ చేయకపోవడంతో నిరాశ ఎదురయింది.

# అంచలంచెలుగా అనుకున్నది సాధిస్తాం

## కడా పీడి వికాస్ మరమ్మాత్

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: అంచెలంచెలుగా అనుకున్నది సాధిస్తాం స్వర్ణ కుప్పమే లక్ష్యంగా పనిచేస్తాం అని కడా పీడి వికాస్ మరమ్మాత్ తెలిపారు. బుధవారం ఆయన కడా కార్యాలయం నందు నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలుగంటున్న స్వర్ణ కుప్పంను సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా పేదల సొంతింటి కలను నిజం చేయడానికి నియోజకవర్గంలో సుమారు 11 వేల ఇళ్లను మంజూరు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నీటి సమస్యలను పరిష్కరించరించేందుకు ఇప్పటివరకు సుమారు రూ. 4 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, 2026 డిసెంబర్ లోపు నియోజకవర్గ వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు రూ.10 కోట్లు కేటాయిస్తున్నామని, ఎస్సీ హాస్టళ్లలో రూ. 3 కోట్లతో మరమ్మత్తు పనులు చేపడుతామన్నారు. కుప్పం పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దటానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని, పట్టణంలో నూతనంగా 2 పార్కులు ఏర్పాటు చేయడానికి



చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. జూన్ నెల నుండి పట్టణంలో ఎలక్ట్రిసిటీ, బ్యూటిఫికేషన్ పనులు చేపడుతామన్నారు. పట్టణంలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. 2 నెలల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నీయోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించి 345 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. మథర్ డైరీ, అలీప్ సంస్థల్లో సుమారు 12 వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. 5 ఏళ్లలో సుమారు 30 వేల మందికి ఉపాధి కల్పించాలని కార్యాచరణ రూపొందించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పై సిఎం చంద్రబాబు తరచూ సమీక్షిస్తున్నారని, రెండు రోజులు నిర్వహించిన సదరం క్యాంపులో రికార్డు స్థాయిలో 5,175 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఇప్పటివరకు 7 ప్రాజెక్టులను కుప్పం నియోజకవర్గానికి తీసుకువచ్చామని, ఇదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ముందుకు వెళుతూ స్వర్గకుప్పం సాధించి తీరుతామన్నారు.

## శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయానికి నూతనంగా ......

# కాబోయే పాలకమండలి సభ్యులకు ఘన సన్మానం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక మూడు రాష్ట్రాల ప్రజల నుండి విశేష పూజలు అందుకుంటూ ద్రవిడ కూడలిలోని కుప్పం పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయానికి నూతనంగా ఎన్నుకోబడుతున్న కమిటీ సభ్యులను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వ ర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకుని శ్రమించిన తమను గుర్తించి, తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీసభ్యులు గా నియమించ బోతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షు లు పిఎస్ మునిరత్నంకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆలయ కీర్తి ప్రతిష్టలు పెంచేలా



తమ విధిని నిర్వహిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అటిజంపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలి

చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 02: పిల్లల్లో అటిజంపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని, చిన్నవయస్సులోనే లక్షణాలను గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తల్లి గురజాల రజని చెప్పారు. బుధవారం ప్రపంచ అటిజమ్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు భవిత కేంద్రంలో రీడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు చిన్నతనం నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న పిల్లలకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. భవిత కేంద్రానికి




వాటర్ క్యాన్, ఇతర పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, రీడ్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ స్టీఫెన్, ఆర్గనైజేషన్ సభ్యులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యోగి వర్సెస్ స్టాలిన్...

లక్నో : జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిస్తున్నామని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 'ఇలా చేయడం వల్ల రాష్ట్రం చిన్నదైపోతుందా?' అని ప్రశ్నిస్తూ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం స్టాలిన్ త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు.యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'యూపీలో తమిళం బోధించే ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు? తమిళం నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళనాడు విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకోవాలని, హిందీని బలవంతంగా రుద్దే ఆలోచనను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.త్రిభాషా విధానంపై యోగి, స్టాలిన్ మధ్య ఇటీవల మాటల యుద్ధం తీవ్రమైంది. స్టాలిన్ ఓటు బ్యాంకు భయంతోనే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించగా, స్టాలిన్ దీనిని 'పొలిటికల్ డార్క్ కామెడీ'గా అభివర్ణించి ఎద్దేవా చేశారు. ఔఇఖ?2020లోని త్రిభాషా సూత్రం ప్రకారం, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్రం చెబుతోంది. అయితే, హిందీని బలవంతంగా రుద్దడానికే ఈ విధానం తెచ్చారని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భాషా విధానం రాజకీయ, సాంస్కృతిక సున్నితత్వాలను తాకుతుండటంతో, ఈ అంశంపై రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం కీలకంగా మారింది. త్రిభాషా విధానం విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందా లేక భాషా వివాదాలను మరింత రెచ్చగొడుతుందా అనేది చూడాల్సి ఉంది.

## ఎన్నాళ్లీ ఎదురు చూపులు

నెల్లూరు :తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది. ఉగాది నాటికి గుడ్ న్యూస్ అందుతుందని భావించిన తెలుగు తమ్ముళ్లకు భర్తీ చేయకపోవడంతో నిరాశ ఎదురయింది. దీంతో టీడీపీ లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడు? అన్నది చర్చగా మారింది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో ట్విస్ట్

విశాఖపట్టణం : వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వెలువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు

విశాఖపట్టణం : జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కల్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మురిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజిక వర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది. శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు



పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కల్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్ధించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడ్ పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కల్యాణ్ వెంటే నడుస్తునానని చెబుతున్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036